క్లుప్తంగా

వైభవంగా కల్యాణోత్సవం



ప్రత్యేక అలంకరణలో సీతారామ లక్ష్మణులు

నగరి: పట్టణ పరిధిలోని పాతభజన గుడివీధిలోని శ్రీరామ ఆలయంలో కల్యాణోత్సవ వేడుకలు వైభవంగా జరిగాయి. ఆనం సురేష్ దంపతులు ఈ ఉత్సవానికి ఉభయదారులుగా వ్యవహరించారు. ఉదయం నుంచి ఆలయంలో విష్ణు సహస్రనామ పారాయణం చేశారు. అనంతరం సీతారామ కల్యాణోత్సవ వేడుకలను నిర్వహించగా పలువురు భక్తులు పాల్గొన్నారు. ఆలయ నిర్వాహకులు విచ్చేసిన భక్తులకు ప్రసాదాలు పంపిణీ చేశారు.

నేటి నుంచి పింక్ బస్ సేవలు

పుత్తూరు: పరమేశ్వరమంగళం పీహెచ్‌సీ పరిధిలో మూడు రోజుల పాటు పింక్ బస్ ద్వారా క్యాన్సర్ వ్యాధికి ఉచిత వైద్య శిబిరాలు అందిస్తున్నట్లు వైద్యాధికారి డాక్టర్ కె.హేమభూషణ్ రెడ్డి తెలిపారు. గురువారం ఆయన మీడియాతో మాట్లాడుతూ స్విమ్స్ తిరుపతి వారి ఆధ్వర్యంలో ఈనెల 26న పరమేశ్వరమంగళం పీహెచ్‌సీ వద్ద, 29న తిరుమలకుప్పం సచివాలయం వద్ద, 30న కేబీఆర్‌పురం పాత సచివాలయం వద్ద పింక్ బస్ ద్వారా సేవలందించనున్నట్లు వెల్లడించారు. రూ.7 వేలు నుంచి రూ.10 వేల వరకు నిర్ధారణ పరీక్షలకు ఖర్చు అవుతుందని, అలాంటిది ప్రభుత్వం ఉచితంగా అందిస్తోందని తెలిపారు. మహిళా డాక్టర్ల పర్యవేక్షణలో జరిగే ఈ ఉచిత వైద్య శిబిరాలను గ్రామీణ మహిళలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

మలేరియాపై అప్రమత్తత అవసరం

పుత్తూరు: మలేరియా పట్ల అప్రమత్తతతో మెలగాలని పరమేశ్వరమంగళం పీహెచ్‌సీ వైద్యాధికారి డాక్టర్ కె.హేమభూషణ్ రెడ్డి సూచించారు. గురువారం గ్రామంలో ప్రపంచ మలేరియా నివారణా దినోత్సవం సందర్భంగా అవగాహనా ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైద్యసిబ్బంది సమిష్టి కృషి కారణంగానే నేడు మలేరియా చాలావరకు అదుపులో ఉందని తెలిపారు. ప్రతి ఒక్కరూ నిర్లక్ష్యం వహించకుండా తగిన జాగ్రత్తలు పాటించాలని సూచించారు. స్వచ్ఛత, పరిశుభ్రతను పాటించడం ద్వారానే సంపూర్ణ ఆరోగ్యాన్ని పొందగలమన్నారు. మలేరియాతో పాటు డెంగ్యూ వ్యాధి నివారణకు సమిష్టి కృషి చేయాల్సిన అవసరం ఉందన్నారు. అనంతరం వైద్యసిబ్బంది ప్రతి శుక్రవారం డ్రై డేని పాటిద్దాం, వేపాకు పొగ దోమలకు సెగ, మలేరియా అంతం–మన పంతం వంటి నినాదాలతో గ్రామంలో అవగాహనా ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో వైద్యాధికారి కె.సాయిచరణ్, ఆరోగ్య విస్తరణాధికారి కె.రమేష్‌బాబు, హెల్త్ సూపర్‌వైజర్ ఆర్.లలిత, సీహెచ్‌ఓలు, ఏఎన్‌ఎంలు, ఆశావర్కర్లు పాల్గొన్నారు.

మలేరియా రహిత సమాజాన్ని నిర్మిద్దాం

శ్రీరంగరాజపురం: మలేరియా రహిత సమాజాన్ని నిర్మించడానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని మండల వైద్యాధికారి గిరిబాబు అన్నారు. ప్రపంచ మలేరియా దినోత్సవాన్ని పురస్కరించుకుని పుల్లూరు క్రాస్ నుంచి శ్రీరంగరాజపురం వరకు ప్రజలకు మలేరియాపై అవగాహన కల్పిస్తూ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా మండల వైద్యాధికారి గిరిబాబు మాట్లాడుతూ మలేరియా దోమకాటు ద్వారా వ్యాప్తి చెందుతుందన్నారు. వ్యక్తిగత శుభ్రత పాటిద్దాం–ఆరోగ్యంగా జీవిద్దాం అని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో ఆరోగ్యసిబ్బంది పాల్గొన్నారు.

పరిసరాల శుభ్రత అందరి బాధ్యత

నింద్ర: మన చుట్టూ ఉన్న పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవడం అందరి బాధ్యత అని వైద్యాధికారి సుమలత అన్నారు. గురువారం ప్రపంచ మలేరియా దినోత్సవాన్ని పురస్కరించుకుని మండల కేంద్రంలో అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ జ్వరాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. కార్యక్రమంలో వైద్యాధికారి వినీషా, హెల్త్ ఎడ్యుకేటర్ గోపి, సీహెచ్‌ఓ శ్రీదేవి, ఏఎన్‌ఎంలు పాల్గొన్నారు.

అప్రమత్తంగా వ్యవహరించండి



అధికారులకు సూచనలిస్తున్న డీసీ విజయ్‌శేఖర్

పుత్తూరు: ఎన్నికల నేపథ్యంలో స్పెషల్ ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారులు అప్రమత్తంగా వ్యవహరించాలని సెబ్ డిప్యూటీ కమిషనర్ టి.విజయ్‌శేఖర్ సూచించారు. గురువారం సాయంత్రం స్థానిక సెబ్ కార్యాలయాన్ని ఆకస్మిక తనిఖీ నిర్వహించారు. రికార్డులను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. ఎన్నికల సమయంలో విధి విధానాలపై అధికారులకు దిశానిర్దేశం చేశారు. అక్రమ రవాణాపై ప్రత్యేకంగా దృష్టి సారించాలన్నారు. నిష్పక్షపాతంగా వ్యవహరిస్తూ డిపార్ట్‌మెంట్‌కు మంచి పేరు తీసుకురావాలని సూచించారు. అత్యుత్తమంగా విధులు నిర్వహించిన వారికి అవార్డులతో పాటు రివార్డులు ఇవ్వడం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో సీఐ ఉరుకుందమ్మ, ఎస్‌ఐ రమణరాజు, సిబ్బంది రవి, మహేష్, సుధాకర్, శ్రీనివాసులు, వినోద్‌కుమార్, హేమవతి, రాజేశ్వరి, శోభారాణి పాల్గొన్నారు.

కొట్రకోన గ్రామంలో మాట్లాడుతున్న డిప్యూటీ సీఎం నారాయణ స్వామి, జక్కిదొనలో ప్రచారం రథంపై నుంచి ప్రజలకు అభివాదం చేస్తున్న డిప్యూటీ సీఎం





ఐదేళ్ల పాలన సంక్షేమానికి చిరునామా

- ప్రజల గుండెల్లో రియల్ హీరో సీఎం జగనన్న
- కృపాలక్ష్మిని మీ ఇంటి బిడ్డగా ఆశీర్వదించండి
- డిప్యూటీ సీఎం నారాయణస్వామి
- వేల్కూరులో ఘనస్వాగతం



వేల్కూరులో దివ్యాంగుడితో మాట్లాడుతున్న డిప్యూటీ సీఎం నారాయణ స్వామి

గంగాధర నెల్లూరు: బడుగు, బలహీన వర్గాల ఆశాజ్యోతి, పేదవారు ధనవంతులు కావాలని కలలుకనే ఏకైక సీఎం జగనన్న అని, ఈ ఐదేళ్ల పాలన సంక్షేమానికి చిరునామాగా నిలిచిందని, నిజంగా ప్రజల గుండెల్లో రియల్ హీరో సీఎం జగనన్న అని డిప్యూటీ సీఎం నారాయణస్వామి అన్నారు. గంగాధరనెల్లూరు మండలం వేల్కూరు, కొట్రకోన పంచాయతీలోని గ్రామాలలో గురువారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు.

వైఎస్సార్‌సీపీని ఆదరించండి..

ప్రచారంలో భాగంగా గ్రామాల్లో డిప్యూటీ సీఎం నారాయణస్వామికి గ్రామాల్లో ఘన స్వాగతం లభించింది. సింగిల్‌విండో అధ్యక్షుడు వేల్కూరు బాబురెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన భారీ బాణ సంచా, డప్పు వాయిద్యాలతో గ్రామాలలోని మహిళలు హారతులు పట్టి భారీ స్వాగతం పలికారు.

మంచి జరగాలంటే ఫ్యాన్‌కు ఓటెయ్యండి

డిప్యూటీ సీఎం నారాయణస్వామి మాట్లాడుతూ పేదల జీవితాల్లో వెలుగులు నింపిన దేవుడు జగనన్న అని, గ్రామాల్లో మౌలిక సదుపాయాల కల్పనకు కృషి చేస్తున్న ప్రభుత్వం జగనన్న ప్రభుత్వం అని తెలిపారు. పేదలకు జరుగుతున్న మంచిని ఓర్వలేక దుష్టశక్తులు ఎన్నో ప్రయత్నాలు చేసి అడ్డుకుంటున్నాయని ప్రజలు వాటిని గమనించి, మరోమారు సంక్షేమ ప్రభుత్వానికి అండగా నిలవాలని కోరారు. ఎస్సీ, ఎస్టీలను అవమానించిన చంద్రబాబుది మోసకారి బుద్ధి అని, ఎన్నికలు రాగానే కొత్తకొత్త హామీలు ఇస్తాడని, మళ్లీ అధికారం చేపట్టాక బాబుకు ప్రజలు గుర్తుండరు అని దుయ్యబట్టారు. తన కుమార్తె కృపాలక్ష్మిని మీ ఇంటి బిడ్డగా ఆశీర్వదించి ఆదరించి రానున్న ఎన్నికల్లో ఫ్యాను గుర్తుపై ఓటు వేయాలని కోరారు. కార్యక్రమంలో మండల కన్వీనర్ పూర్ణచంద్రారెడ్డి, రాష్ట్ర గ్రీనింగ్ బ్యూటిఫికేషన్ కార్పొరేషన్ డైరెక్టర్ గుణశేఖర్ రెడ్డి, జిల్లా రైతు విభాగం అధ్యక్షుడు వెంకటరెడ్డి, జిల్లా అధికార ప్రతినిధి వీరక నెల్లూరు కోదండన్, సర్పంచుల సంఘం అధ్యక్షుడు ఏకాంబరం, వేల్కూరు సర్పంచ్ మునెమ్మ, ఎంపీటీసీ రజని, కొట్రకోన సర్పంచ్ సుభాషిణి, ఎంపీటీసీ జయంతి, నాయకులు కుట్టి, రూప, లక్ష్మీకరరెడ్డి, మోహన్, జయరాం, విజయ శేఖర్, సుధాకర్ రెడ్డి పాల్గొన్నారు.

ఫ్యాన్ గాలికి కూటమి కుదేల్

వెదురుకుప్పం: ఎన్నికల్లో ప్రజలు మరోమారు జగనన్నను సీఎంగా ఆశీర్వదించేందుకు సిద్ధంగా ఉన్నారని, దీంతో ఫ్యాన్ గాలికి టీడీపీ అండ్ కో కూటమి పార్టీలు తుడిచి పెట్టుకుపోవడం ఖాయమని ఉప ముఖ్యమంత్రి నారాయణస్వామి కోరారు. గురువారం మండలంలోని గంటావారిపల్లె, జక్కిదొన, ఎస్సీ కాలనీ, నచ్చుకూరు, నంబాలపల్లె, ఎస్టీ కాలనీ, ఉప్పరపల్లె గ్రామాల్లో ఆయనతో పాటు ఆయన కుమార్తె, చిత్తూరు ఎంపీ రెడ్డెప్ప వేర్వేరుగా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. అనంతరం చిత్తూరు ఎంపీ రెడ్డెప్ప మాట్లాడుతూ మీకు అన్నివిధాలా మంచి చేసిన ప్రభుత్వాన్ని మరోమారు ఆదరించాలని కోరారు.

హోరెత్తిన ప్రచారం..

మండలంలోని తిరుమలయ్యపల్లె పంచాయతీకి చెందిన కొందరు బీసీ నాయకులు డిప్యూటీ సీఎం సమక్షంలో పార్టీలో చేరారు. కార్యక్రమంలో పరిశీలకులు ఆనందరెడ్డి, ఎంపీపీ నాగరాణి, జెడ్పీటీసీ సుకుమార్, మండల పార్టీ అధ్యక్షుడు పద్మనాభరెడ్డి, ఉపాధ్యక్షుడు రామయ్య, రాష్ట్ర కార్యదర్శి ధనుంజయరెడ్డి, రాష్ట్ర సంయుక్త కార్యదర్శి బండి హేమసుందర్‌రెడ్డి, బీసీ సెల్ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి బట్టే సుబ్రమణ్యం, జేసీఎస్ నియోజక వర్గ కన్వీనర్ బోడిరెడ్డి నారాయణరెడ్డి, సింగిల్‌విండో చైర్మన్ లోకనాథరెడ్డి, ఎంపీటీసీలు తోకల మురళీరెడ్డి, గుణశేఖర్, భాస్కర్, చిన్నబ్బ, కో–ఆప్షన్ సభ్యుడు వెంకటేష్, మాజీ ఎంపీపీలు అరుణ, పురుషోత్తం, సర్పంచ్‌లు కావేరి, గోవిందయ్య, ఎంపీటీసీ మాజీ సభ్యులు మునిరత్నం, రోశిరెడ్డి, మాజీ సర్పంచ్‌లు గోవిందన్, పెద్దిరెడ్డి, చిన్నబ్బరెడ్డి, హేమశేఖర్ రెడ్డి, బాలకృష్ణారెడ్డి, జిల్లా స్టీరింగ్ కమిటీ సభ్యులు శివాజి, సీనియర్ నాయకుడు భీమశంకర్‌రెడ్డి, సచివాలయ కన్వీనర్లు మార్కొండ రెడ్డి, వెంకటేష్, యువత మండల అధ్యక్షుడు గణపతిరెడ్డి, ప్రభాకర్‌రెడ్డి, పెద్దబ్బ రెడ్డి, నీలకంఠరెడ్డి, ఈశ్వర రెడ్డి, విక్రమ్‌రెడ్డి, బాబు, వ్యవసాయ విభాగం మండల అధ్యక్షుడు పెద్దిరెడ్డి ఉమాచంద్రా రెడ్డి, పురంధర్‌రెడ్డి, యుగంధర్‌రెడ్డి, రామ్మూర్తి, ఉమాపతి కార్యకర్తలు పాల్గొన్నారు.

అభివృద్ధే అజెండాగా పాలన



ఎన్నికల ప్రచారంలో మాట్లాడుతున్న డిప్యూటీ సీఎం నారాయణస్వామి

శ్రీరంగరాజపురం: ప్రజలకు ఈ ఐదేళ్ల పాటు నిరంతరంగా సంక్షేమం అందించిన జగనన్న ప్రభుత్వానికి మళ్లీ అవకాశం ఇవ్వండి అని డిప్యూటీ సీఎం నారాయణస్వామి అన్నారు. గురువారం మండలంలోని కటికపల్లిలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సంక్షేమ పథకాల ద్వారా పేదలకు దోచి పెడుతున్నారని ఏడ్చిన చంద్రబాబు, పవన్, లోకేష్ ఆ పథకాలు కొనసాగిస్తానని చెబుతూ మోసం చేసేందుకు వస్తున్నారని ప్రజలు కూటమి మాటలు నమ్మి మోసపోవద్దని కోరారు. ఈ ఎన్నికలు పేదవారికి పెత్తందారులకు మధ్య జరుగుతున్నాయని, ప్రజలు వైఎస్సార్‌సీపీ వైపే ఉన్నారని తెలిపారు.

టీడీపీ, జనసేన నుంచి వైఎస్సార్‌సీపీలోకి..

టీడీపీ, జనసేన పార్టీలకు చెందిన జయప్రకాష్ నాయుడు, వాసు నాయుడు, సుబ్రమణ్యం నాయుడు, జనసేన నాయకుడు నరేష్ ఆధ్వర్యంలో సుమారు 50 కుటుంబాలకు డిప్యూటీ సీఎం నారాయణస్వామి పార్టీ కండువా కప్పి ఆహ్వానించారు. కార్యక్రమానికి మండల కన్వీనర్ మణి, జెడ్పీటీసీ రమణప్రసాద్‌రెడ్డి, వైస్ ఎంపీపీ గీత చంద్రయ్యనాయుడు, సర్పంచ్ మార్కొండయ్య, జెడ్పీటీసీ మాజీ సభ్యులు గురవారెడ్డి, మాజీ మండల కన్వీనర్ అనంతరెడ్డి, నియోజకవర్గ కాపు సంఘం అధ్యక్షుడు విజయబాబు, నాయకులు సురేష్, జనార్దన్, నవీన్, అమాసయ్య, మణి, మునస్వామి, గుండలాయ్య పాల్గొన్నారు.

సమస్యాత్మక పోలింగ్ బూత్‌ల పరిశీలన



సూచనలు ఇస్తున్న జనరల్ అబ్జర్వర్ కైలాష్ వాంఖేడ్

పుత్తూరు: మున్సిపాలిటీ పరిధిలోని సమస్యాత్మక పోలింగ్ బూత్‌లను గురువారం నగరి నియోజకవర్గ ఎన్నికల జనరల్ అబ్జర్వర్ కైలాష్ వాంఖేడ్ పరిశీలించారు. స్థానిక గేట్‌పుత్తూరులోని దాసరిగుంట అంగన్‌వాడీ కేంద్రంలోని 53, 54, 55 పోలింగ్ బూత్‌లను పరిశీలించి అధికారులకు తగిన సూచనలు చేశారు. బూత్‌ల వద్ద మౌలిక వసతులపై ఆరా తీశారు. పట్టణ పరిధిలో 85 ఏళ్లు పైబడిన వారు ఎంత మంది ఉన్నారని, హోమ్ ఓటింగ్ కోసం ఎంతమంది దరఖాస్తు చేసుకున్నారన్న వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో కమిషనర్ కెఎల్ఎన్‌రెడ్డి, బీఎల్‌ఓలు, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

శాంతియుత నిరసనపై కేసులు పెట్టడం దారుణం

కార్వేటినగరం: శాంతియుతంగా నిరసన చేపడుతున్న వైఎస్సార్‌సీపీ నాయకులపై కేసులు పెట్టడం దారుణమని వైఎస్సార్ కాంగ్రెస్ శ్రేణులు అన్నారు. గురువారం వారు విలేకరుల సమావేశంలో మాట్లాడారు. రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి ఉన్న జనాదారణను ఓర్వలేక టీడీపీ నాయకులు రాళ్లతో దాడి చేసి గాయపరచడం జీర్ణించుకోలేక అంబేడ్కర్ జయంతిని పురస్కరించుకుని గాండ్లమిట్ట కూడలిలో ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా నిర్వహించిన శాంతియుత నిరసనపై పోలీసులు కేసులు నమోదు చేసి, ఇబ్బందులు పెట్టేందుకు చూస్తున్నారని తెలిపారు. వైఎస్సార్‌సీపీ కార్యకర్తలపై పోలీసులు కక్షసాధింపు చర్యలు మానుకోవాలని కోరారు. తమపై నమోదు చేసిన కేసును ఉపసమహరించుకోవాలని చెప్పారు.

వైఎస్సార్‌సీపీ గెలుపే మనందరి లక్ష్యం



తాటిమాకులపల్లెలో ఎన్నికల ప్రచారం చేస్తున్న ప్రభుత్వ సలహాదారు జ్ఞానేంద్రరెడ్డి, దయాసాగరరెడ్డి

పెనుమూరు(కార్వేటినగరం): వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ గెలుపే లక్ష్యంగా ప్రతి నాయకుడు, కార్యకర్త పని చేయాలని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి, సత్యవేడు నియోజకవర్గం పరిశీలకులు మహాసముద్రం దయాసాగరరెడ్డి పిలుపునిచ్చారు. గురువారం ఆయన రాష్ట్ర ప్రభుత్వ సలహాదారులు మహాసముద్రం జ్ఞానేంద్రరెడ్డి ఆధ్వర్యంలో తాటిమాకులపల్లె, గుత్తావాండ్లవూరు పంచాయతీల్లో ఎమ్మెల్యే అభ్యర్థి కృపాలక్ష్మి, ఎంపీ అభ్యర్థి రెడ్డెప్పను గెలిపించాలని ప్రచారం చేపట్టారు. వారు మాట్లాడుతూ సంక్షేమ పథకాలు అమలు కావాలంటే మరోమారు జగన్మోహన్ రెడ్డిని ముఖ్యమంత్రి చేసుకుందామని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షుడు విజయకుమార్ రెడ్డి, మాజీ మండల పార్టీ అధ్యక్షుడు సురేష్‌రెడ్డి, జెడ్పీటీసీ సభ్యులు దొరస్వామి, సింగిల్‌విండో అధ్యక్షుడు గోవింద రెడ్డి, ఏఎంసీ చైర్మన్ కమలాకర్ రెడ్డి, జిల్లా కార్యవర్గ సభ్యులు దూది మోహన్, మండల యువత అధ్యక్షుడు లోకేష్ రెడ్డి, వైస్ ఎంపీపీ కోదండన్, వడ్డెర కార్పొరేషన్ డైరెక్టర్ మనోహర్, ఎంపీటీసీ శివలింగం, సర్పంచ్ వెంకటేశులు, జ్యోతినాథ్, కృష్ణారెడ్డి, సర్పంచ్ జయచంద్రారెడ్డి, దేవరాజులు రెడ్డి, నవీన్‌కుమార్ రెడ్డి, గంధం ముని, పులికల్లు బాలాజీరెడ్డి, రాజారెడ్డి, కత్తిరెడ్డిపల్లె సుధాకరరెడ్డి, దాము, మురళి, హరికృష్ణ పాల్గొన్నారు.

సారా బట్టీలపై దాడులు



నిందితులు జీవ, అలీ అరెస్టు చూపుతున్న ఎస్‌ఐ

పాలసముద్రం: మండలంలోని నరసింహపురంలో ఎస్‌ఐ భారతి తమ సిబ్బందితో కలసి గురువారం సారా బట్టీలపై దాడులు చేశారు. ఆమె మాట్లాడుతూ నరసింహపురం గ్రామస్తుల నుంచి అందిన సమాచారం మేరకు నరసింహపురం సమీపంలో సారా కాస్తున్న జీవ, అలీని అరెస్టు చేసి, వారి నుంచి 20 లీటర్ల సారా స్వాధీనం చేసుకున్నట్లు ఎస్‌ఐ తెలిపారు. అలాగే 400 లీటర్ల బెల్లపు ఊటను ధ్వంసం చేసి, కేసు దర్యాప్తు చేస్తున్నట్లు చెప్పారు.

జగనన్న పాలనతోనే సంక్షేమం కొనసాగింపు



ఓట్లు అభ్యర్థిస్తున్న మంత్రి కుటుంబసభ్యులు లక్ష్మి, లావణ్య

పుత్తూరు: నగరి నియోజకవర్గ ప్రజల కోసం అహర్నిశలు శ్రమిస్తున్న పర్యాటక శాఖ మంత్రి ఆర్‌కే రోజాకు ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని మంత్రి కుటుంబసభ్యులు లక్ష్మి, లావణ్య ఓటర్లను అభ్యర్థించారు. గురువారం మున్సిపాలిటీ 6వ వార్డులో ఇంటింటికీ వెళ్లి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలకు వివరిస్తూ ఓట్లు అభ్యర్థించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజారంజక పాలన అందిస్తున్న వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని రెండవసారి ముఖ్యమంత్రిగా, నగరి ఎమ్మెల్యేగా మూడోసారి రోజమ్మకు పట్టం కడదామని పిలుపునిచ్చారు. ప్రస్తుతం అమలవుతున్న సంక్షేమ పథకాలు కొనసాగాలంటే మళ్లీ వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం అధికారంలోకి రావాలన్నారు. ఎన్నికలు సమీపిస్తున్న కొద్దీ ప్రతిపక్ష తెలుగుదేశం పార్టీ నాయకులు మోసపూరిత వాగ్దానాలను గుప్పిస్తున్నారని వాటిని నమ్మవద్దని మంత్రి రోజాను గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ హరి, వైస్ చైర్మన్లు శంకర్, జయప్రకాష్, నాయకులు జయబాబు, శ్రీనివాసులురెడ్డి, ఏకాంబరం, షకీలా, ఇందుమతి, లారీ మోహన్, మనోహర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

రోజమ్మా.. నీ గెలుపు ఖాయం..





పుత్తూరులో మంత్రి రోజాను హత్తుకుని ఆప్యాయంగా పలకరిస్తున్న వృద్ధురాలు, విజయపురంలో..

- ప్రజల ఆప్యాయత, అనురాగాల నడుమ కొనసాగుతున్న ప్రచారం
- మంత్రి రోజాపై అభిమానం చాటుకుంటున్న వృద్ధులు



నువ్వు గెలవాలని వేంకటేశ్వరున్ని కోరుకున్నట్లు మంత్రి రోజాతో చెబుతున్న వృద్ధురాలు

నగరి: ఎన్నికల ప్రచారంలో భాగంగా ప్రజలు వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీకి బ్రహ్మరథం పడుతున్నారు. సంక్షేమ గాలికి ఫ్యాను జోరుగా తిరుగుతోంది. అందుకు తగ్గట్టుగా పార్టీ శ్రేణులు హుషారుగా ప్రచారంలో పాల్గొంటున్నారు. దీంతో ప్రచారానికి వెళ్లే గ్రామాల్లో పండగ వాతావరణం నెలకుంటోంది. అవ్వతాతల ఆప్యాయతలకు, గ్రామస్తుల అభిమానానికి అద్దం పడుతోంది. అది ప్రచార కార్యక్రమంలా కాకుండా ఇంటికి వారి ఆడబిడ్డ వస్తే ఎంత ఆనందంగా ఆహ్వానించి అభిమానం చాటుకుంటారో.. అచ్చం అలాగే పార్టీపైన, మంత్రి రోజాపైన అలాంటి అభిమానాన్ని చాటుతున్నారు. మంత్రి రోజాను హత్తుకుని దిష్టి తీస్తూ కల్మషం లేని తమ అభిమానాన్ని చాటుకోవడం ప్రచార పర్వంలో ప్రత్యేకతను చాటుకుంటోంది. 'నా తల్లి రోజమ్మ.. బంగారం.. నా ఆశీస్సులతో బాగుండాలి', బిడ్డా గెలిచేది మన పార్టీనే.. నీదే విజయం .. నీ కోసం తిరుమల వెంకటేశునికి మొక్కుబడి పెట్టుకున్నా..' అంటూ పలుచోట్ల వృద్ధులు మంత్రి రోజాతో అన్న మాటలు. ఈ ప్రభుత్వంలో ఎంతమంచి జరిగింటే, మంత్రి ఆమెకు ఎంత సాయపడింటే ఇంత ఆప్యాయతను చూపుతారని ప్రచారానికి వెళ్లిన వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ శ్రేణులు చర్చించుకున్నారు. ఇవి వృద్ధులు వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీపై పెట్టుకున్న అభిమానానికి సాక్ష్యాలుగా, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీదే విజయం అనడానికి సంకేతాలుగా నిలుస్తున్నాయి.

వైఎస్సార్‌సీపీలో చేరిన టీడీపీ నేత



మంత్రి రోజా సమక్షంలో వైఎస్సార్‌సీపీలో చేరుతున్న అమానుల్లా

నగరి: మున్సిపాలిటీ 23వ వార్డు ఆదం కాలనీకి చెందిన టీడీపీ సీనియర్ నేత ఎంఏ అమానుల్లా తన అనుచరులతో కలిసి గురువారం పర్యాటక శాఖ మంత్రి ఆర్కే రోజా సమక్షంలో వైఎస్సార్‌సీపీలో చేరారు. టీడీపీ ఆవిర్భావం నుంచి అదేపార్టీలో వివిధ హోదాల్లో కొనసాగుతూ వచ్చిన అమానుల్లా, గతంలో నగరి పంచాయతీ వైస్ ప్రెసిడెంట్‌గా, జిల్లా మైనారిటీ సెల్ వైస్ ప్రెసిడెంట్‌గా పని చేశారు. ఆయనకు మంత్రి పార్టీ కండువా కప్పి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత ఐదేళ్లలో ముస్లింలకు జరిగిన మేలు గతంలో ఎన్నడూ జరగలేదని స్పష్టం చేశారు. మంత్రి ఆర్కే రోజా పార్టీలకు అతీతంగా సంక్షేమం, అభివృద్ధి అందించారని తెలిపారు. రోజా చారిటబుల్ ట్రస్ట్ ద్వారా పేదలకు సాయం అందిస్తున్న వైనం నచ్చి వైఎస్సార్‌సీపీలో చేరినట్లు వివరించారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ నాయకులు పాల్గొన్నారు.

సంక్షేమ పాలనకే పట్టం కట్టండి



వైఎస్సార్‌సీపీలో చేరిన వారితో నేతలు

పాలసముద్రం: ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి అత్యధిక మెజారిటీతో ఎమ్మెల్యే అభ్యర్థి కృపాలక్ష్మిని గెలిపించాలని జెడ్పీటీసీ సభ్యుడు అన్నళగన్, మండల కన్వీనర్ తులసి యాదవ్, ఎంపీటీసీ గోవిందరాజులు, సర్పంచ్ అయ్యప్ప తెలిపారు. గురువారం పాలసముద్రం పంచాయతీలోని బీసీ కాలనీ, సన్నగుంట, రాచపాల్యం, ఆదిఆంధ్రవాడ, దళితవాడ గ్రామాల్లో వైస్ ఎంపీపీ శేఖర్ యాదవ్, సినీ నటుడు, నిర్మాత షణ్ముగం పార్టీ కార్యకర్తలతో కలసి ఎన్నికల ప్రచారం చేపట్టారు. సినీ నిర్మాత షణ్ముగం యాదవ్ మాట్లాడుతూ సీఎం వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి అందిస్తున్న సంక్షేమ పాలనలో ఎంతో మంది పేదల కుటుంబాల్లో వెలుగులు వికసించాయని ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి మళ్లీ వైఎస్సార్‌సీపీనే గెలిపించాలని తెలిపారు. ఇంటింటికీ వెళ్లి ఎమ్మెల్యే అభ్యర్థి డిప్యూటీ సీఎం కుమార్తె కృపాలక్ష్మికి ఓటు వేయాలని కరపత్రాలు పంపిణీ చేశారు.

వైఎస్సార్‌సీపీలో చేరిక..

సన్నగుంట శీను మండడి తన అనుచరులతో కలిసి గురువారం వైఎస్సార్‌సీపీలో చేరారు. ఈ సందర్భంగా వారికి సినీ నిర్మాత షణ్ముగం, మండల కన్వీనర్ తులసియాదవ్ కండువాలు వేసి సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు. అలాగే టీడీపీ సీనియర్ నాయకుడు దిలీప్ యాదవ్ ఆయన అనుచరులతో 30 మంది వైఎస్సార్‌సీపీ తీర్థం పుచ్చుకోగా జెడ్పీటీసీ సభ్యుడు అన్నళగన్, మండల కన్వీనర్ తులసి యాదవ్ ఆయనకు పార్టీ కండువాలు వేసి పార్టీలో సాదరంగా ఆహ్వానించారు. కార్యక్రమంలో సుందరరాజు, సర్పంచ్ అయ్యప్ప, ఎంపీటీసీ గోవిందరాజు, మాజీ ఎంపీటీసీ మురుగేష్, చంద్రశేఖర్‌రాజు, వరదరాజు, చిన్నవరదరాజు, సిద్ధమండడి, అరుల్, కుట్టి, ప్రేమ్‌కుమార్, ఆనందన్, ప్రకాష్, రవిరెడ్డి, గోపాల్, సుమన్, ధనుంజయరెడ్డి, షణ్ముగరెడ్డి, వెంకటేష్, కృష్ణయ్య, మనోహర్, రాజామణి, నరసింహనాయుడు పాల్గొన్నారు.

దళిత ద్రోహి చంద్రబాబు



వైఎస్సార్‌సీపీలో చేరిన వారితో ఇందిరా ప్రియదర్శిని, ఎంపీపీ లత, నాయకులు



మంగళ హారతులు పడుతున్న మహిళలు

కార్వేటినగరం: రాష్ట్రంలోనే దళితులను మోసం చేసిన ఏకైక వ్యక్తి, దళిత ద్రోహి చంద్రబాబు అని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి కళత్తూరు నారాయణ స్వామి కుమార్తె ఇందిరాప్రియదర్శిని అన్నారు. గురువారం మండల పరిధిలోని కొటార్వేడు పంచాయతీలో ఎంపీపీ లత, సర్పంచ్ శీలారాణి, ఎంపీటీసీ విమల ఆధ్వర్యంలో ఇంటింటా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ చంద్రబాబు, పవన్ కల్యాణ్‌ల తీరు నచ్చకే టీడీపీ, జనసేనల నుంచి వైఎస్సార్‌సీపీలోకి భారీగా వలసలు వస్తున్నారని తెలిపారు. నియోజకవర్గంలో ఉప ముఖ్యమంత్రి హోదాలో తన తండ్రి నారాయణస్వామి చేసిన అభివృద్ధిని చూసి ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి మా సోదర కృపాలక్ష్మిని, ఎంపీ రెడ్డెప్పను గెలిపించాలని కోరారు.

టీడీపీ, జనసేన నుంచి వైఎస్సార్‌సీపీ గూటికి..

టీడీపీకి కంచుకోటగా ఉంటున్న కొటార్వేడు దళితవాడ నుంచి టీడీపీ నాయకులు, జనసేన నాయకులు సి.బుజ్జి, రాజేంద్రయ్య, బాబు ఆధ్వర్యంలో 10 కుటుంబాలు వైఎస్సార్‌సీపీలో చేరడంతో వారికి ఇందిరా ప్రియదర్శిని పార్టీ కండువాలు కప్పి స్వాగతించారు. ఈ సందర్భంగా బుజ్జి మాట్లాడుతూ దళితులను పార్టీ గెలుపునకు కరివేపాకులా వాడుకునే పార్టీలో ఉండలేక, ఎస్సీలను చులకన భావంతో మాట్లాడుతూ అడుగడుగునా అవమానిస్తుండడంతో టీడీపీలో ఇమడ లేకపోతున్నామని తెలిపారు. జీడీనెల్లూరు నియోజకవర్గంలో ఎమ్మెల్యే అభ్యర్థి కళత్తూరు కృపాలక్ష్మి గెలుపునకు అండగా నిలుస్తామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి బాలాజీ, మాజీ మండల కన్వీనర్ ధనుంజయవర్మ, ఆర్.సుబ్రమణ్యం, వెంకటేష్, విజయ్, ఆనంద్, జేమ్స్, ప్రభాకర్‌రెడ్డి, గుణారెడ్డి, రాజశేఖర్, రమేష్, వెంకటముని, ఉమాపతి, రామనాథరెడ్డి, మహేష్, బండి జగదీష్, మురారీ, దాము తదితరులు పాల్గొన్నారు.